**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 06 మార్చి, 2022.

## అశుతోష్ మిశ్రా నివేదిక ప్రాతిపదికన వేతనాల పునర్నిర్ణయం జరగాలి

అశుతోష్ మిశ్రా సారధ్యంలోని 11వ వేతన సవరణ సంఘం నివేదిక ప్రాతిపదికన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సమగ్ర ఒప్పందానికి రావాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ జరగాలని, సిపియస్ రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది. రాబోయే శాసన సభల సమావేశాల్లో ఈ నివేదిక మీద చర్చించాలని డిమాండ్ చేస్తున్నది.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఆర్టీసి ఉద్యోగుల జీతభత్యాలు, సర్వీసులపై చేసిన సిఫార్సుల ఆధారంగా ఆ సంఘాలతో ఒప్పందాలకు రావాలని డిమాండ్ చేస్తున్నది.

అశుతోష్ మిశ్రా నివేదికను వెల్లడించాలని, దాని ఆధారంగా వేతన సవరణ ఒప్పందం జరగాలని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాపిత ఆందోళన చేశారు. అయినా ప్రభుత్వం మొండిగా నివేదికను బయటపెట్టడానికి తిరస్కరించింది. ఉద్యోగ సంఘాలు చేసిన ఈ డిమాండ్లు అందుకోసం జరిపిన ఆందోళన న్యాయమైనవేనని నివేదికలోని అంశాలు రుజువు చేస్తున్నాయి. అశుతోష్ మిశ్రా కమిటీ నివేదికను ముందుగా వెల్లడి చేయకుండా ఉద్దేశపూర్వకంగానే నివేదికను తొక్కిపట్టిందని స్పష్టమవుతోంది. ఆందోళన చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలకు రాజకీయ దురుద్దేశాలను ఆరోపించడం ద్వారా ప్రభుత్వమే కుట్రపూరిత వైఖరితో వ్యవహరించిందని తేటతెల్లమవుతోంది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి